దశ  దిశ

దినఫలం

సెప్టెంబర్ 22, 2022

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగ జీవితం సంతృప్తికరంగా ఉంటుంది. ఆరోగ్యం చాలావరకు మెరుగుపడుతుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగిపోతాయి. పెళ్లి సంబంధం కుదురుతుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విద్యార్థు లు పురోగతి సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. స్నేహితురాలితో సరదా గా గడుపుతారు.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

ఉద్యోగంలో స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం నిలకడగా ఉంటుంది కానీ, ఖర్చులు బాగా పె రుగుతాయి. పెళ్లి సంబంధం వాయిదా పడుతుంది. ఆరోగ్యం పరవాలేదు. ధనలాభ సూచనలున్నాయి. విద్యార్థులకు అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ప్రేమ వ్యవహారం పెళ్లికి దారితీస్తుంది. చిన్న  వ్యాపా రులకు బాగుంది.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఇంతకన్నా మంచి ఉద్యోగం కోసం ప్రయత్నాలు సాగిస్తారు. ఇంటా బయటా కాస్తంత ఒత్తిడి  ఉంటుం ది. డబ్బు సమస్య పరిష్కారం అవుతుంది. స్నేహితులు అపార్థం చేసుకునే సూచనలున్నాయి. పెళ్లి సం బంధం కుదరవచ్చు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. విద్యార్థులకు బాగుంటుంది. స్నేహితురాలితో కాలక్షేపం చేస్తారు.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగ జీవితం సాఫీగా సాగిపోతుంది. ఎంత ప్రయత్నించినా కొన్ని పనులు ఆలస్యం అవుతాయి. రాజకీయ, సామాజిక రంగంలోని వారికి సమయం బాగుంది. కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తారు. ఎవరికీ హామీలు ఉండవద్దు. విద్యార్థులు కష్టపడాల్సి ఉంటుంది. స్నేహితురాలితో పెళ్లి ప్రస్తావన తీసుకు వస్తారు.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఉద్యోగం మారడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆదాయం నిలకడగా ఉంటుంది. అప్పులు తగ్గించుకునే ప్రయత్నం చేయండి. పెళ్లి ప్రయత్నాలు సానుకూలపడతాయి. విదేశాల్లో ఉన్న సంతానం నుంచి ఆశించిన శుభవార్త వింటారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. విద్యార్థులకు పరవాలేదు. స్నేహితురాలి మీద ఖర్చు చేస్తారు.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

ఉద్యోగంలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లివారి నుంచి స్పందన లభించకపోవచ్చు. సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటారు. దూరపు బంధువులు కలిసే అవకాశం ఉంది. విద్యార్థులకు కొద్దిగా పరవాలేదు. స్నేహితురాలు బిజీ అయిపోతుంది. ఆర్థిక లావాదేవీలు నష్టం కలిగిస్తాయి.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ఉద్యోగంలో అధిక శ్రమ వల్ల ఇబ్బంది పడతారు. అన్ని విధాలా అనుకూలమైన సమయం. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. మంచి చోట పెళ్లి సంబంధం కుదురుతుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విద్యార్థులు పురోగతి సాధిస్తారు. స్నేహితురాలి నుంచి సహకారం లభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు ఆశించిన ఫలితాలనిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఉద్యోగ జీవితం బాగానే ఉంటుంది. కుటుంబ సంబంధమైన సమస్యలు ఇబ్బంది పెడతాయి. మన శ్శాంతి లేకుండా చేస్తాయి. ఆదాయం నిలకడగా ఉంటుంది. కానీ, ఖర్చులు బాగా పెరుగుతాయి. తల పెట్టిన పనులు పూర్తవుతాయి. శుభవార్తలు వింటారు. అనారోగ్యానికి అవకాశం ఉంది. విద్యార్థులు బా గా కష్టపడాల్సి ఉంటుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

అన్ని విధాలా అనుకూలమైన సమయం అని చెప్పవచ్చు. ఉద్యోగంలో మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. అనుకున్న పనులు పూర్తవుతాయి. విద్యార్థులు సునాయాసంగా విజయాలు సాధిస్తారు. మీ అనారోగ్యానికి పరిష్కారం దొరుకుతుంది. పెళ్లి ప్రయత్నాలు ఫలవంతం అవుతాయి. స్నేహితురాలితో సరదాగా గడుపుతారు.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

ఇంటా బయటా బాగా ఒత్తిడి పెరుగుతుంది. బంధుమిత్రులు సహాయం కోసం ఒత్తిడి చేస్తారు. ఆదా యం నిలకడగా ఉంటుంది కానీ, అనవసర ఖర్చులు బాగా పెరుగుతాయి. విద్యార్థులు ప్రశంసలు అం దుకుంటారు. మధ్య మధ్య అనారోగ్యాలు తప్పకపోవచ్చు. శ్రమ మీద పనులు పూర్తవుతాయి. ఆర్థిక లావాదేవీలతో ఇబ్బంది పడతారు.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఉద్యోగ జీవితం సాఫీగా గడిచిపోతుంది. వ్యాపారులకు, స్వయం ఉపాధివారికి సమయం అనుకూలంగా ఉంది. పెళ్లి సంబంధం కుదరవచ్చు. ఆదాయం నిలకడగా ఉంటుంది. రాదనుకున్న డబ్బు అనుకో కుండా చేతికి అందుతుంది. విద్యార్థులు శ్రమ పడాల్సి ఉంటుంది. స్నేహితురాలితో షికార్లు చేస్తారు. స్పెక్యులేషన్ జోలికి వెళ్లవద్దు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఉద్యోగంలో సమస్యలు  ఎదురవుతాయి. ఆదాయం నిలకడగా ఉంటుంది. వైద్య ఖర్చులు, అనవసర ప్రయాణాలతో ఇబ్బంది పడతారు. సామాజిక కార్యకలాపాల్లో పాల్గొంటారు. దగ్గరి బంధువులను కలుసుకుంటారు. ఆదాయం పెంచుకునే మార్గం ఆలోచిస్తారు. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. విద్యార్థులు పురోగతి సాధిస్తారు.